01ATP29F_01ATP29F.qxd 29-09-2024 PM 10:41 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 30 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# ప్రకృతి ప్రకోపానికి దంపతులు బలి

- పాలు పిండుతూ పరలోకానికి ఆ జంట - రెప్పపాటులో 4 ప్రాణాలను బలిగొన్న ఒక్క పిడుగు దెబ్బ
- గోరంట్ల మండలం దిగువపల్లి తాండాలో ఘటన - సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గోరంట్ల సిఐ శేఖర్
- మృతులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు, పాడి ఆవులకు రూ.35 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి సవితమ్మ



పిడుగుపాటుకు మృతి చెందిన దంపతులు



మృతదేహాలను పరిశీలిస్తుననసిఐ శేఖర్

**గోరంట్ల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ప్రకృతి చూపిన ప్రకోపానికి నిండు ప్రాణాలు బలై బాధిత కుటుంబం పాలిట పిడుగుపాటు శాపమై ఆ ఫ్యామిలీని చిన్నాభిన్నం చేసిన ఘటన ఆ గిరిజన తాండాలో విషాదాన్ని నింపింది. ఈ సంఘటన గోరంట్ల మండలం దిగువ గంగంపల్లి తాండాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. దశరథ్‌నాయక్ (45), దేవిబాయి (42) దంపతులు తమ కుటుంబ జీవనం కోసం పాడి ఆవులను పెంచు కుంటున్న నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున పాడి ఆవుల నుండి పాలు సేకరించే నిమిత్తం దంపతులిద్దరూ ఆవు నుండి పాలు పిండుతుండగా ఒక్కసారిగా వర్షం మొదలైన నేపథ్యంలో విపరీతమైన శబ్దంతో ఆ దంపతుల సమీపంలో



మృతి చెందిన జంట పాడి ఆవులు

పిడుగు పడడంతో షాక్‌కు గురై ఆ దంపతులతో పాటు రెండు పాడి ఆవులు సైతం అక్కడికక్కడే మృత్యువాతపడిన సంఘటన ఆ తాండాలో తీవ్ర విషాదాన్ని నింపింది. వారితో పాటు తమ కుమారుడైన జగదీశం సైతం ఈ షాక్‌కు గురై విషమ పరిస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనతో మృతులిద్దరూ కొన ఊపిరితో వున్నారన్న అనుమానంతో గ్రామస్తులు హుటాహుటిన వారిని పెడపల్లికి తరలించగా అప్పటికే ఇరువురు మృతి చెందినట్లు నిర్ధారణ కావడంతో తిరిగి వారిని స్వగ్రామానికి తీసుకొచ్చారు. సమాచారం తెలుసు కున్న గోరంట్ల సిఐ శేఖర్ అక్కడికి చేరుకుని జరిగిన సంఘటనపై వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతులకు ఒక్కొక్కరికి 4 లక్షల చొప్పున పాడి ఆవులకు ఒక్కొక్కదానికి 35 వేల రూపాయల చొప్పున పరిహారం అందచేస్తామని హామి ఇస్తూ ఆ కుటుంబానికి మంత్రి సవితమ్మ ప్రగాఢసానుభూతి తెలియచేశారు. బాధిత కుటుంబాన్ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బాచన్నపల్లి బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, ఉత్తమరెడ్డి, మాజీ సర్పంచు నరేష్, తదితరులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ధర్మవరంలో ఏం జరుగుతోంది..?

- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను మంత్రి సత్యకుమార్ వెనకేసుకు రావడానికి కారణం ఏమిటి..?
- ధర్మవరం పట్టణంపై అనువణువు పట్టు ఉండడమే కారణమా..?
- బిజెపి పాగా వేయడానికి వ్యూహం రచిస్తున్నారా..?

**అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురంజిల్లా ధర్మవరం పట్టణంలో రానున్న రోజుల్లో బిజెపి బలాన్ని పెంచుకునేందుకు ఆ పార్టీ నేత, మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యూహంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. విశ్వహిందూ పరిషత్‌కు చెందిన కొందరు నాయకులను తన అంతరంగికులుగా పెట్టుకుని ధర్మవరంలో పట్టు సాధించేందుకు మంత్రి సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే మున్సిపల్ కమిషనర్‌గా వైసీపీ హయాంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను మంత్రి ఏరి కోరి తెచ్చుకున్నారని అభిప్రాయం ఉంది. 2021-2023 మధ్య కాలంలో వైసిపి హయాంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున పని చేశారు. ధర్మవరం మున్సిపాలిటీలను అన్ని వార్డుల్లో వైసిపి, టిడిపి కార్యకర్తలు, నాయకుల బలాలు బలహీనతలపై మల్లికార్జునకు మంచి అవగాహన ఉందని, వాళ్లని ప్రస్తుతం కట్టడి చేయాలన్నా, బిజెపి వైపు తిప్పుకోవాలనుకున్నా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రస్తుతం ధర్మవరం పట్టణంలో టిడిపి వారిని కట్టడి చేసి బిజెపి వారు వార్డుల్లో బలము పెంచుకోవాలని అంటే మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున వ్యూహాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలని బిజెపి భావిస్తోంది. విశ్వహిందూ పరిషత్‌లో ఇతర ప్రాంతాల్లో కీలకంగా పనిచేసిన కొందరు నాయకులను మంత్రి స్థానికంగా తన అంతరంగికులుగా నియమించుకుని ధర్మవరంలో పట్టు కోసం వ్యూహాలు రచిస్తున్నట్లు తెలియవచ్చింది. రాబోయే రోజుల్లో ఇతర నేతలపై ఎక్కువ ఆధారపడకుండా ఉండాలని బిజెపి వారి ఆలోచన, అందులో భాగంగా వైసిపి హయాంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, టిడిపి వర్గీయులు ఇక్కట్ల గురి చేశారు. అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చెప్పిందే విధంగా నడుచుకున్నాడని అలాంటి అధికారిని మళ్లీ ఇప్పుడు ఎలా నియమించారని టిడిపి నేత పరిటాల శ్రీరామ్, ఇతర టిడిపి వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున వద్దని మంత్రి కాన్వాయ్‌ని టిడిపి వర్గీయులు అడ్డుకున్నప్పటికీ మంత్రి తన పట్టు విడువటం లేదు. మున్సిపల్ కమిషనర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో అన్నది వేచిచూడాలి. అయితే మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున విషయంలో సత్యకుమార్ మాట్లాడుతూ.. కమిషనర్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నట్లు కనిపిస్తోంది. అధికారిని అధికారిగా మాత్రమే చూడాలి, ఏ ఎమ్మెల్యే ఉంటే వారికి కొద్దోగొప్పో అనుకూలంగా చేస్తారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కొత్త అధికారుల్ని సృష్టించలేం కదా అని మంత్రి వివరణ ఇస్తున్నారు. ఇదే సమయంలో ధర్మవరం నియోజకవర్గంలో తన మద్దతుదారులకు, బిజెపి సానుభూతిపరులకు 50 శాతం కోటాను నామినేటెడ్ పోస్టులను, స్టోర్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర పోస్టులు ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ వర్గీయులు పట్ల పడుతుండడం టిడిపి స్థానిక నాయకులకు, కార్యకర్తలకు మింగుడు పడలేదు. ధర్మవరం నియోజకవర్గంలో స్థానికంగా టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు ఉన్నారు. నియోజకవర్గంలో మెజార్టీ కార్యకర్తలు, నాయకులు, టిడిపి వారే ఉన్నందున ఎక్కువ నామినేటెడ్ పోస్టులు టిడిపి వారికే తగ్గాలని టిడిపి వాళ్లు పట్టుబడుతున్నారు. ఇదే సమయంలో బిజెపి వారు కూడా ఎక్కువ పోస్టులు అడుగుతున్నారు. స్టోర్ డీలర్లు, తదితర నామినేటెడ్ పోస్టుల్లో విషయంలో కూటమి నేతల మధ్య పంచాయితీ కుదరడం లేదు. అందుకే స్టోర్ డీలర్లుగా ఇంకా ఎక్కువగా వైసీపీ వారు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో గత ఎ న్నికల్లో మంత్రి సత్యకుమార్ విజయం కోసం పని చేసిన ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు కూడా స్థానిక పరిస్థితులను మింగుడు పడటం లేదు. మంత్రి సత్యకుమార్, యువ నేత పరిటాల శ్రీరామ్ మధ్య గ్యాప్ పెరిగే అవకాశం కనిపిస్తోంది. టిడిపి కార్యకర్తలు, టిడిపి నాయకులు ఎన్నో ప్రశ్నలు స్పందిస్తున్న మంత్రి సత్యకుమార్, ఆయన మద్దతుదారులు సమాధానం ఇస్తూనే మీరే కాదు మేము కూడా జగమొండి అనే రీతిలో ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ కమిషనర్ విషయంలో ఎవరి మాట అని అడుగుతుందో వేచి చూడాల్సిందే. టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో ధర్మవరం నుంచి బజెపి తరపున గెలుపొందిన సత్యకుమార్ యాదవ్ కూడా రాష్ట్ర క్యాబినెట్‌లో ధర్మవరం నుంచి బిజెపి తరపున గెలుపొందిన సత్యకుమార్ కూడా క్యాబినెట్‌లో ఉన్నాడు. బిజెపి తరుపున ఒకే ఒక్కడున్నట్లు ఒకరేక్యాబినెట్‌లో ఉన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండగానే గతంలో వివిధ రాష్ట్రాలకు బిజెపి తరపున పరిశీలకునిగా, ఇన్‌చార్జ్‌గా సత్యకుమార్ పని చేసి బిజెపి అధిష్టానం వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అందుకే ధర్మవరం సీటును బిజెపి కోటా కింద మాజీ ఎమ్మెల్యే గోనుగుట్ల సూర్యనారాయణ తెచ్చుకునేందుకు గట్టి ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదు.

ఒకవైపు సేవా కార్యక్రమాలు క ఒనసాగిస్తూ మరోవైపు బిజెపి పెద్దల అండదండలతో వ్యాపార రంగంలోకి కోట్లకు పడగలెత్తిన గోనుగుంట్ల సూర్యనారాయణ కాదని సత్యకుమార్‌కు బిజెపి టికెట్ ఇచ్చారు. ఎన్నికల్లో సత్యకుమార్ గెలిచి మంత్రి కూడా అయి ఇప్పుడు తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు.

# తిరుమల లడ్డు కల్తీపై నిగ్గు తేల్చాలి

- కల్తీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి : సినీనటుడు సుమన్



మీడియాతో మాట్లాడుతున్న సినీ నటుడు సుమన్



స్వామివారి చిత్రపటం అందచేస్తున్న ఆలయ అధికారులు, వేదపండితులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

తిరుమల లడ్డు కల్తీపై నిగ్గు తేల్చాలని సినీనటుడు సుమన్ అన్నారు. కల్తీకి పాల్పడిన వారిని ఉగ్రవాదుల తరహాలో శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆదివారం గుంతకల్లు పట్టణంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు వున్నారని ఇలాంటి చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. ఏ మతంలోనైనా సరే ప్రసాదాలను కల్తీ చేయడం ఘోరమైన తప్పిదమన్నారు. టిటిడి బోర్డు మెంబర్లుగా నియమించేవారిని పార్టీలకు అతీతంగా దైవభక్తి వున్న వారిని నియమించాలన్నారు. ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో టిటిడి బోర్డుతో పాటు ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించాలన్నారు. ఒక్కసారి అనుమానం వచ్చినప్పుడు నివృత్తి చేయాల్సిన బాధ్యత పాలకమండలిపై వుందన్నారు. తాను వెంకటేశ్వరస్వామి పాత్ర చేశానని ఆ పవిత్రత ఏమిటో నాకు తెలుసన్నారు. ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు చేస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడేవారికి రెండేళ్ల పాటు కఠిన శిక్షపడేలా చట్టాలు తీసుకరావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ కల్తీ లడ్డు వ్యవహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యులను శిక్షించాలన్నారు. అనంతరం ఆయన ప్రసిద్ధ శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు, వేదపండితులు స్వాగతం పలికి స్వామివారి ఫోటోతో పాటు శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందచేశారు.

## తూతూమంత్రంగా

# సివిల్ రైట్స్ డే నిర్వహణ...!

- అది కూడా కొన్ని మండలాల్లోనే - ఇక చాలా మండలాల్లో అసలే నిర్వహించని వైనం
- ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్,ఎస్పీ దృష్టికి తీసుకెళ్లిన డివిఎంసి మెంబర్లు
- తహశీల్దార్లను నివేదికలు అడిగినా పంపడంలేదంటున్న ఎస్సీవేల్ఫేర్ అధికారులు
- నేడు సివిల్ రైట్స్ డే అన్ని మండలాల్లో జరిగేనా?



ఆగస్టు 30న పెద్దవడగూరు గ్రామంలో నిర్వహించిన సివిల్ రైట్స్ డే (ఫైల్)

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ప్రతి నెల 30వ తేదీ ప్రతి మండలంలని ఒక గ్రామంలో సివిల్ రైట్స్ డే (పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవం)ను కొందరు మండల స్థాయి అధికారులు తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారని కుల సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. మరి కొన్ని మండలాల్లో అయితే అసలే నిర్వహించడం లేదని సాక్షాతు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అందిన సమాచారం.

జిల్లాలో ప్రతి నెల 30వ తేదీ ప్రతి మండలంలో ఒక గ్రామంలో సివిల్ రైట్స్ డే (పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవం)ను నిర్వహించాలని ప్రభుత్వం జీవో నెం:128 (పిఓఏ-1)ను 21-11-2001న విడుదల చేసింది. ఆ జీవో ప్రకారంగా ప్రతి నెల 30వ తేదీ ప్రతి మండలంలో ఒక గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేయాలి. ఆ గ్రామ సభకు ప్రతి మండల తహశీల్దార్, ఎంపిడివో, ఎస్ఐ, దేవాదాయ శాఖ అధికారి, సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ మెంబర్లు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, స్టాట్యూటరీ కమిటీ మెంబర్లు, ఉపాధ్యాయులు, కుల సంఘాల పెద్దలు, ఎన్‌జీవోలు, అందరూ మండల స్థాయి అధికారులు హాజరై అంటరానితం నిర్మూలన, పిసిఆర్, పిఓఏ చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. తహశీల్దార్ ప్రతి నెల నిర్వహించిన గ్రామసభ మినిట్స్ ప్రతులను జిల్లా కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారికి పంపించాలి. కానీ కొన్ని మండలాల్లో మాత్రమే సివిల్ రైట్స్ డే నిర్వహిస్తున్నారని, అందుకు కూడా కేవలం కొందరు అధికారులు మాత్రమే హాజరై తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారని కుల సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇక చాలా మండలాల్లో అయితే అసలే నిర్వహించడం లేదని, ఒకవేళ నిర్వహించివుంటే అందుకు సంబంధించిన మినిట్స్ ప్రతులను పంపించాలని ఆయా తహశీల్దార్లను కోరినా స్పందించడం లేదని సాక్షాతు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులే చెబుతుండటం అందుకు నిదర్శనం. గత కొంత కాలంగానే సివిల్ రైట్స్ డే నిర్వహణపై కొందరు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, జిల్లా యంత్రాంగం కూడా పట్టించుకోవడం లేదని కుల సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా ఈ ఎడాది ఆగస్టు 7న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డివిఎంసి సభ్యులు కూడా జిల్లాలో ప్రతి నెల మండలంలోని ఒక గ్రామంలో 30వ తేదీ జరిగే సివిల్ రైట్స్ డేను జరపడం లేదని,గ్రామాలలోని ప్రజలకు ఇంకా చట్టం గురించి అవగాహన లేదనే విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ కూడా స్పందించి అన్ని మండలాల్లో ప్రతి నెల ఒక గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ఈనెల 30వ తేదీ (సోమవారం) జిల్లాలోని అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డేను నిర్వహిస్తారా?, అందుకు అన్ని శాఖల అధికారులు, సంబంధిత ప్రజా ప్రతినిధులు హాజరవుతారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

### అన్ని మండలాల్లో నిర్వహించేలా చర్యలు :ఎస్సీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి

ప్రతి నెల 30వ తేదీ జిల్లాలోని అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డేను నిర్వహించాలని, అందుకు సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరైయ్యేలా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గట్టి చర్యలు తీసుకున్నాము. సివిల్ రైట్స్‌డే నిర్వహించిన మరుసటి రోజు మినిట్స్ ప్రతులను జిల్లా కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి పంపించాలని తహశీల్దార్‌ను ఆదేశాలు ఇచ్చాము.

## అధికారం మార్పిడితోనే

# సమ సమాజం ఏర్పడదు

- పాలక వర్గం స్వభావంలో మార్పు రావాలి
- దేశంలో గత రెండేళ్లలో 94 మంది బిలీనియర్లు పుట్టుకొచ్చారు
- దేశంలో ఆర్థిక అసమానతలు రూపుమాపే దిశలో సీపీఎం అడుగులు
- లెనిన్ శత వర్ధంతి సభలో ప్రొఫెసర్ వి.కె.రామచంద్రన్



సభలో మాట్లాడుతున్న ప్రొ. కె.రామచంద్ర



సభకు హాజరైన వివిధ సంఘాలు, పార్టీల నేతలు, కార్యకర్తలు



లెనిన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో**

అధికార మార్పిడి జరిగినంత మాత్రాన సమసమాజ స్థాపన సాధ్యం కాదు.. పాలక వర్గ స్వరూపంలోనే మార్పు రావాల్సి ఉంది అని కేరళ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసరు వికె.రామచంద్రన్ పేర్కొన్నానరు. లెనిన్ శతజయంతి సందర్భంగా అనంతపురం నగరంలోని అలేఖ్య ఫంక్షన్ హాల్‌లో సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యం విప్లవం అన్న అంశంపై సదస్సు జరిగింది. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వికె.రామచంద్రన్ మాట్లాడుతూ.. నేటి పెట్టుబడిదారి వ్యవస్థలో పేద, ధనికుల మధ్య అంతరాలు అనివార్యమని మార్క్స్, లెనిన్‌లు ఇద్దరూ ఆనాడే తమ రచనల ద్వారా తెలిపారన్నారు. ఈ సమాజంలో పాలకవర్గాన్ని కూడా పెట్టుబడి దారుల ప్రయోజనాలను కాపాడేందుకే పని చేస్తాయని చెప్పారు. అందుకే ఈ సమాజంలో ఆర్థిక అసమానతలు అధికమని వివరించారు. రష్యాలో సోవియట్ పతనమైన 1991 తరువాత పెట్టుబడి దారి వ్యవస్థ మరింత బలపడిందన్నారు. భారతదేశంలోనూ స్వాతంత్రానికి పూర్వం సమసమాజ భావనలే అధికంగా ఉండేవని తెలిపారు. అయితే క్రమంగా వారు మారుతూ బడాపెట్టుబడి, పెట్టుబడి, భూస్వామ్య లక్షణాలు పెరిగాయని పేర్కొన్నారు. 1991లో సరళీకరణ ఆర్థిక విధానాలు దేశంలో అమలు చేయడం ప్రారంభించాక మరింత వేగవంతమయ్యాయన్నారు. దీనికి మతత్వం కూడా తోడైందని చెప్పారు. అప్పటి నుంచి ఆర్థిక అంతరాలు మరింత పెరుగుతున్నాయన్నారు. దేశంలో 271 మంది బిలియనీర్స్ ఉన్నారన్నారు. ఇందులో 94 మంది గడిచిన రెండేళ్లలో కొత్తగా పుట్టుకొచ్చారన్నారు. మరోవైపు పేదరిక, దారిద్ర్యం పెరుగుతోందన్నారు. ప్రతి నలుగురు చిన్నారుల్లోముగ్గురికి సరైన పౌష్టికాహారం లభించడం లేదని వివరించారు. ఇది యునెస్కో చెబుతున్న గణాంకాలేనని వివరించారు. కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. రోజు పనికెళ్లినా కుటుంబం నెట్టుకురాలేని పరిస్థితులు దేశంలో ఉన్నాయని చెప్పారు. ఈ అంశాలు పోవాలంటే పాలకవర్గం యొక్క స్వభావం మారాల్సి ఉంటుందన్నారు. స్వభావం మారడమంటే సమాజ మార్పు జరగాల్సి ఉందన్నారు. ఈ లక్ష్యంతోనే 1964 తరువాత సిపిఎం ఏర్పాటైందన్నారు. ఆ దిశగా దేశంలో ఆర్థిక అసమానతలను రూపుమాపే దిశగా ప్రభుత్వాలు సాగుతున్నాయన్నారు. దేశంలో నున్న నిర్ధిష్ట పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ అందుకు అనుగుణంగా తమ ప్రణాళికలో మార్పులు చేసుకుని ముందుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో లెనిన్ యొక్క ఆలోచనలను మరోమారు పునరుచ్చరణ చేసుకోవాల్సి ఉందన్నారు. అందుకోసమే ఆయన శత వర్ధంతి సభలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు, డాకట్ర్ భానుకిరణ్, ఎస్ఎం.బాషా, గోవిందరాజులు, సత్యబోస్, రాజ్‌మోహన్, రమణయ్య, లాయర్స్ సతీష్, రంగనాయకులు, సత్యనారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సావిత్రి, ఒ.నల్లప్ప, బాలరంగయ్య, నాగేంద్ర, శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు రామాంజినేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణ, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, పరమేష్, విద్యా సంస్థల ప్రతినిధులు జయచంద్ర, శ్రీదేవి, రామకృష్ణారెడ్డి, మనోహర్, ఇర్ఫాన్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

02ATP29_02ATP29.qxd 29-09-2024 PM 10:36 Page 1



## రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించిన కమీషనర్



జలమయమైన రోడ్డును పరిశీలిస్తున్న కమీషనర్

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి జలమయమైన రోడ్లు, డ్రైనేజీలను ఆదివారం హిందూపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. అదేవిధంగా హిందూపురం పట్టణ సమీపంలోని గొల్లపల్లి వాటర్ సప్లై ఇంటెక్‌ను పరిశీలించారు. అక్కడ ఒక మోటర్ మాత్రమే పనిచేస్తున్నట్లు గుర్తించారు. అనంతరం ట్రాన్స్‌ఫార్మర్ యార్డును ఆయన పరిశీలించారు. కమీషనర్ వెంట డిఇ సుబ్రమణ్యం, సిబ్బంది వున్నారు.

## గిరిజన కుటుంబానికి ఢిల్లీ నుండి ఎంపి పార్థుడు పరామర్శ



హిందూపురం ఎంపి పార్థసారధి

**గోరంట్ల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం దిగువగంగంపల్లి తాండాలో జరిగిన పిడుగుపాటు సంఘటనకు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి మృతుల కుటుం బానికి హిందూపురం ఎంపి బికె పార్థసారధి టెలిఫోన్ ద్వారా తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దిగువగంగంపల్లి తాండాకు చెందిన భార్యభర్తలు దశరథ్‌నాయక్, దేవిబాయి ఆదివారం ఉదయం పిడుగుపాటుతో మృతి చెందారు. వీరికి సంబంధించిన 2 అవులు కూడా మృతి చెందాయి. వీరి కుమారుడు జగదీష్‌నాయక్ పరిస్థితి విషమంగా వుండడంతో పుట్టపర్తిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పిడుగుపాటుకు భార్యాభర్తలు మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబసభ్యులను ఎంపి ప్రగాఢసానుభూతి తెలియచేశారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎక్స్‌గ్రేషియా ఇప్పించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎంపి హామీ ఇచ్చారు.

### గిరిజన కుటుంబానికి సానుభూతి తెలిపిన
## బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్



**గోరంట్ల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం దిగువ గంగంపల్లి తాండాలో పిగుడుపాటు సంఘటనపై బిజెపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు. దిగువగంగంపల్లి తాండాకు చెందిన భార్యభర్తలు దశరథ్‌నాయక్, దేవిబాయి ఆదివారం ఉదయం పిడుగుపాటుతో మృతి చెందారు. వీరికి సంబంధించిన 2 అవులు కూడా మృతి చెందాయి. వీరి కుమారుడు జగదీష్‌నాయక్ పరిస్థితి విషమంగా వుండడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పిడుగుపాటుకు భార్యాభర్తలు మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబసభ్యులను జిఎం శేఖర్ ప్రగాఢసానుభూతి తెలియచేశారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎక్స్‌గ్రేషియా ఇప్పించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన తెలియచేశారు.

### పిడుగుపాటు పాటుకు గురైన కుటుంబానికి
## 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

**- మృతులకు సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నరసింహులు**



**గోరంట్ల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం దిగువగంగంపల్లి తాండాలో పిడుగుపాటుకు గురై భార్యాభర్తలు దశరథ్ నాయక్, దేవిబాయిలు మృతి చెందడం బాధాకర మని కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నరసింహులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిప ఈ దంపతులు పాడి ఆవులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తరుణంలో ఆదివారం ఉదయం ఆకస్మికంగా పిడుగుపాటుకు గురై మృతి చెందగా వారి కుమారుడు కూడా తీవ్రంగా గాయపడడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పిడుగుపాటుకు గురైన కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి గాయపడిన వ్యక్తికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించాలని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## విల్లాపై పిడుగుపాటు..తప్పిన ప్రమాదం

**గోరంట్ల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**



పిడుగుపాటుకు దెబ్బతిన్న గోడ

గోరంట్ల పట్టణ సమీపంలోని గుమ్మయ్యగారిపల్లి వద్ద గల ఆర్‌విఎం సరోవరం విల్లాస్‌లో ఆదివారం ఉదయం వర్షం కురుస్తున్న సమయంలో వెంకటరెడ్డి నివాసంపై పిడుగుపడిన సంఘటనలో ఇళ్లు స్వల్పంగా దెబ్బతినింది. అయితే ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పిడుగుపాటుకు రెండు రెండవ అంతస్తు సెల్లార్ గోడ చివర పడడంతో స్వల్పంగా గోడ దెబ్బతిని చీలికలు ఏర్పడిన సంఘటన చోటు చేసుకుంది.

## పిడుగుపాటుకు మరణించివారి కుటుంబాన్ని ఆదుకుంటాం

**- జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్**

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

గోరంట్ల మండలం గంగంపల్లి మజార దిగువ గంగంపల్లి తాండాలో పిడుగు పాటుకు ఒకే కుటుంబంలో మరణించిన దశరథ్‌నాయక్, దేవీబాయి కుటుంబాన్ని ఆదుకుంటామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఓ ప్రకటనలో తెలియజేశారు. వీరి కుమారుడు జగదీష్ గాయాల పాలవగా మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ సంఘటన పట్ల జిల్లా కలెక్టర్ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతులకు ఒక్కోక్కరికి రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియ చెల్లించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని, గాయపడ్డ వ్యక్తికి ప్రభుత్వం ద్వారా రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అలాగే ఈ సంఘటనలో చనిపోయిన రెండు ఆవులకు గాను ఒక్కోక్క ఆవుకు రూ.37,500 చొప్పున నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పరంగా అవకాశాలు ఉన్న మేరకు ఆదుకుంటామని కలెక్టర్ తెలియజేశారు.

## సమావేశాన్ని విజయవంతం చేయండి

**అమరాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మడకశిరలోని మార్కెట్‌యార్డులో సోమవారం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మడకశిర నియోజకవర్గ స్థాయి క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ గణేష్, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల వారు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## తిరుమల పర్యటనను ఎందుకు రద్దు చేసుకొన్నారో జగన్‌రెడ్డి బయట పెట్టాలి



శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు



గోపూజలు చేస్తున్న బిజెపి నాయకులు

**మడకశిర సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

జగన్మోహన్‌రెడ్డి తిరుమల పర్యటనను ఎందుకు రద్దు చేసుకొన్నారో బయట పెట్టాలని బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కోటవీధిలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో "గోవు ఘోష విను గోవిందా" అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తేదేపా,జనసేన నాయకులతో కలసి శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలను జరిపించారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి పిలుపుమేరకు ప్రపంచవ్యాప్త హిందువులంతా కలియుగ ప్రత్యక్షదైవంగా ఆరాధించే శ్రీవేంకటేశ్వరస్వామికి కలుషిత నైవేద్యం సమర్పించారని గత 15 రోజులుగా టిటిడి అధికారులు ప్రభుత్వ అధినేతలు ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చేస్తున్న పత్రిక ప్రకటనలను చూసి యావత్ హిందూ సమాజం తీవ్ర మనోవేదనకు గురైతే మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం గోవు కూడా కలుషిత ఆహారం తిని కలుషిత పాలు ఇస్తుందని సభ్య సమాజం తలదించుకొనేలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రపంచంలోనే ఆక్సిజన్ తీసుకొని ఆక్సిజన్ వదిలే జంతువు ఒక గోమాత మాత్రమేనని అలాంటి గోమాతను అవమానించడం సిగ్గుచేటని అన్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో గతంలో ముఖ్యమంత్రిగా పాలించిన జగన్మోహన్‌రెడ్డి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడం హిందూ సాంప్రదాయాన్ని అవమానిండమేనని తిరుమల ప్రధానార్చకులు రమణదీక్షితులు ప్రశ్నిస్తే అతనిని తిరుమల నుండి బయటికి పంపేశారని అన్నారు. టిటిడి బోర్డుకు క్రైస్తవ సాంప్రదాయం ఉన్నవారిని ఛైర్మన్‌గా నియమించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మహా ప్రసాదంగా భావించే లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వుల అవ శేషాలను కల్తీ చేయడం హిందూవులను ఘోరంగా అవమానించడమేనని అన్నారు. ఈ ఘోరమైన పాపానికి గోమాతకు పూజ చేశామని తెలిపారు, కల్తీ లడ్డూలను రూపాయలు 25 నుండి రూపాయలు 50 చేసి భక్తులకు వితరణ చేసి పాపాన్ని మూటగట్టుకొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు మల్లికార్జున, జనసేన నాయకులు వెంకటేష్, జన్వంత్,బిజెపి నాయకులు లెంకప్ప, హనుమంతు, వెంకటేష్‌బాబు, నరసింహప్ప, కమలాకర్, సత్యనారా యణ, పెన్నప్ప, నారాయణప్ప, విరూపాక్షి మరియు మహిళలు పాల్గొన్నారు.

## చీకట్లో చోరీకి వచ్చాడు..విద్యుత్‌షాక్‌కు బలయ్యాడు



సంఘటనా స్థలంలో మృతి చెందిన దృశ్యం

**గోరంట్ల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం బూదిలిపంచాయతీ పరిధిలోని కాగానపల్లి గ్రామ సమీపంలోని గ్రామ రైతు చాకలి వెంకటరమణప్ప పొలం వద్ద ఆదివారం తెల్లవారుజామున విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను చోరీ చేసేందుకు వైర్లు కట్ చేస్తున్న సమయంలో విద్యుత్‌షాక్‌కు గురై సోమందేపల్లి పట్టణానికి చెందిన మహబూబ్‌బాష (41) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. కాగానపల్లి గ్రామ సమీపంలో 25 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అయితే వాటిని పగులగొట్టి అందులో వున్న విలువైన వైర్లను అమ్మి సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో మహబూబ్‌బాష ఈ చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ సూరి, బాలచంద్ర, వసీం, కాంట్రాక్టర్ గంగిరెడ్డి తదితరులు వైర్లు కట్ చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. సమాచారం తెలుసుకున్న సిఐ శేఖర్ అక్కడికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సంఘటనపై గోరంట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నాలుగేళ్ల తర్వాత పునఃప్రారంభం అవుతున్న అగళి సంత

**అగళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

అగళి సంత మార్కెట్ కరోనా వల్ల నిలిచిపోయి నాలుగేళ్లు అయింది. ప్రభాతవార్తలో అగళజ సంతను ప్రారంభించరా..అగళిపురాతన ప్రారంభం ఎప్పుడు, అగళి సంతను ప్రారంభించండి అనే కథనాలను రెండేళ్లుగా ప్రభాతవార్తలో ప్రచురించింది. సదరు సంత మార్కెట్ విషయాన్ని ఎంపిపితోపాటు జడ్పిటిసి సర్పంచులతో పలు మార్లు కార్యదర ఇశ ఎంపిడిఓలు ప్రస్తావించారు. అందుకు అధికారుల, ప్రజా ప్రతినిధులంతా స్పందించి, సంత మార్కెట్ ప్రారంభానికి తేదిని నిర్ణయించారు. 6-10-2024న గతంలో సంత తోపులో మాడల్ స్కూల్ సమీపంలో మార్కెట్ నిర్వహించడానికి పంచాయితీ వారు నిర్ణయం తీసుకున్నారు. ఈ మార్కెట్‌లో కూరగాయల వ్యాపారం, గేదెలు, మేకలు, ఎద్దులు, ఆవులు, బర్రెలు, కిరాణ వాస్తువులు, పండ్ల వ్యాపారం, కుమ్మరులు, కమ్మరి తమలపాకు, బట్టల వ్యాపారం, ఇతరాత్ర వ్యాపారాలు చేసుకోవడానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. కావున ప్రజలు, వ్యాపారస్తులు రగామ పంచాయితీ సంతను ప్రతి ఆదివారం నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని ప్రజలు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని అగళి పంచాయితీ వారు తెలిపారు.

## స్వర్ణాంధ్ర 2047 గురించి రాసిన పోటీల్లో విద్యార్థులు జిల్లాకు ఎంపిక

**అగళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

స్వర్ణాంధ్ర 2047 గురించి అగళి ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ వారు వక్తృత్వ, వ్యాసరచన, చర్చా వేదిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో వక్తృత్వ పోటీలలో 10వ తరగతి చదువుతున్న అమృత ఇనగలూరు ఉన్నత పాఠశాలకు చెందిన వి ద్యార్థి. ఆమె పోటీల్లో మొదటి స్థానం సంపాదించింది. వ్యాసరచన పోటీల్లో రేఖశ్రీ ఉన్నత పాఠశాల ఇనగలూరు (మొదటి బహుమతి) చర్చా వేదికలో అమృత, రేఖశ్రీలకు ప్రథమ స్థానం వచ్చింది. ఇద్దరికి సమాన మార్కులు రావడంతో నిర్ణేతలు వారిద్దరిని మొదటి స్థానంకి ఎంపికైనట్లు తెలిపారు. ఇక్కడ విజేతలుగా ఉన్న వీరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 2046 స్వర్ణాంధ్ర అనే అంశంపై డిఇఒ సమక్షంలో 30వ తేదిఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు.

## ధర్మవరం కూటమిలో ఎలాంటి విబేదాలు లేవు

**- టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్**

**- మా మూడు పార్టీల లక్ష్యం.. ధర్మవరం అభివృద్దే..!**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

**ధర్మవరం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ధర్మవరంలో ఎన్డీయే కూటమి పార్టీల మధ్య ఎలాంటి విబేదాలు లేవని, తెలుగుదేశం పార్టీ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. గత రెండు మూడు రోజులుగా జరుగుతున్న వివాదాస్పద కార్యక్రమాలపై ఆయన స్పందించారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో మూడు పార్టీల నాయకులతో కలిసి పరిటాల శ్రీరామ్ మీడియా సమావేశం నిర్వహించారు. కూటమిలో ఎలాంటి విబేదాలు లేవని, కమిషనర్ నియామకం అంశంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయన్నారు. గతంలో ఆయన కమిషనర్‌గా పని చేసిన సమయంలో వైసిపికి అనుకూలంగా వ్యవహరించి, టిడిపి నేతలను ఇబ్బంది పెట్టారని, ఇదే అంశాన్ని మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయితే ఈ విషయాలు ఏవి మంత్రి సత్యకుమార్‌కు తెలయవని చెప్పనట్టు వివరించారు. ఆయన అన్ని అంశాలు పరిశీలించి కచ్చితంగా తగిన నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల ముందు మేము ఎలా కలిసి ఉన్నామో ఇప్పుడు అలానే కలిసి ఉన్నామని స్పష్టం చేశారు. ధర్మవరాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని, పరిటాల శ్రీరామ్ అన్నారు. కచ్చితంగా ధర్మవరంకు మంత్రి సత్యకుమార్ ప్లస్ అవుతారని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం ఏర్పడినా మొదటి ఆరు నెలలు చిన్న చిన్న సంఘటనలు ఉంటాయని, అధికారులు, నాయకులు అంతా సెట్ కావడానికి సమయం పడుతుందన్నారు. ఇప్పుడిప్పుడే అన్ని సెట్ అవుతూన్నయని, ఇక ఫోకస్ అంతా అభివృద్ధి మీద ఉంటుందన్నారు. గతంలో భూ కబ్జాలు, అనేక అక్రమాలు గురించి కూడా సత్యకుమార్‌కు చెప్పామని, వాటన్నింటిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. ఇక్కడ చాలా మందికి జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు ధర్మవరం సబ్ జైల్ వద్ద సంఘటన, అనుకోకుండా జరిగిందన్నారు. ఊరు నుంచి బహిష్కరించాలన్న వ్యాఖ్యలపై అదివారు కోరుకుంటే ఏమీ చేయలేమన్నారు.

## శరన్నవరాత్రుల కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ ఛైర్మన్ రామానందన్

**లేపాక్షి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. ఈ మేరకు శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆయన ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని విజయంవంతం చేయాలని ఆయన కోరారు. పది రోజుల పాటు అమ్మవారికి ప్రతిరోజు వివిధ అలంకరణలో విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూజలతో పాటు అన్నదాన ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారు. అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తుశాఖ సహాయకులు రాము, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రామానందం మిత్రులు, సభ్యులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు ఘనసన్మానం



లేపాక్షి ఆలయ గైడును సన్మానిస్తున్న దృశ్యం

**లేపాక్షి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం అన్నదాన సత్రంలో లేపాక్షి ఆలయ గైడు విరూపన్నను కమిటీ సభ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అన్నదానసత్రం కమిటీ సభ్యులు రాంప్రసాద్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా విరూపన్న గైడుగా పనిచేస్తూ లేపాక్షి ఆలయ చరిత్రను పర్యాటలకు వివరించడం జరుగుతోందన్నారు. పర్యాకులతో విరూపన్న మమేకమై ఆలయ చరిత్రను సంపూర్ణంగా పర్యాటకులకు వినిపించడంతో పాటు వారి నుండి అభినందనలు పొందిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. ఇకపై కూడా టూరిజం శాఖ నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ సహాయకుడు రాము, అన్నదాన కమిటీ సభ్యులు వైస్ఎంపిపి అంజన్‌రెడ్డి, రామచంద్రరావు, హనుమంతు, వెచ్చం రవీంద్ర, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చెడిపోయిన ఆర్ఓ ప్లాంట్ మరమ్మత్తు



మరమ్మత్తు చేస్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

మధూడి గ్రామంలో ఆర్డిటి స్వచ్చంద సంస్థ వారు ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. సదరు ఆర్ఓ ప్లాంట్ చెడిపోవడంతో మరమ్మత్తు కోసం ఎమ్మెల్యే రాజును, మాజీ శాసనమండలి సభ్యులు తిప్పేస్వామిని గ్రామస్తులు సంప్రదించగా తక్షణమే మరమ్మత్తులు చేయించుకోవాలని, తక్షణ సాయం అందిస్తామని తెలపడంతో ఆదివారం ఆర్ఓ ప్లాంట్‌మరమ్మత్తు చేయడం జరిగిందని తెలుగుదేశం నాయకులు కెంచు యాదవ్, తిప్పేస్వామి తెలిపారు. అందుకు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు ధన్యవాదాల తెలిపారు. నియోజకవర్గ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, తెలుగు యువత ఉపాధ్యక్షులు కెంచు యాదవ్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు సభ్యత్వం తప్పనిసరి

**- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు సభ్యత్వం తప్పనిసరిగా ఉండాలని ఆ పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. పుట్టపర్తి సాయి అరామం నందు ఆదివారం నిర్వహజంచిన నియోజకవర్గ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంకు పల్లె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి మనిషికి ఆధార్ ఎలా గుర్తింపు కార్డు అయ్యిందే అదే తీరుగా ప్రతి తెదేపా కార్యకర్తకు సభ్యత్వ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. రాబోయే కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి సభ్యత్వం ఉన్నవారికే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి పదవితోపాటు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. కేవలం రూ.100ల సభ్యత్వంతో వారికి రూ.2 లక్షల ప్రమాద బీమా, ఎన్‌టిఆర్ ట్రస్ట్ ద్వారా వారి పిల్లలకు ఉచిత విద్య లభిస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే పింఛన్ రూ.4 వేలకు పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని, దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడంతో పాటు దశలవారీగా హామీలనునెరవేర్చడం జరుగుతుందన్నారు. విజయవాడ వరదబాధితులను ఆదుకునేందుకు రూ.10 లక్షల విరాళం అందించిన అమడగూరు టిడిపి కన్వీనర్,మండల టిడిపి కుటుంబ సభ్యులను, తెలుగు తమ్ముళ్ళను పల్లె అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల కన్వీనర్లు విజయ్‌కుమార్, రామకృష్ణ, శ్రీనివాసులు, మల్లిరెడ్డి, మైలే శంకర, జయచంద్ర, గోపాల్ రెడ్డి, రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌళిక వసతుల కల్పన కార్పోరేషన్ సభ్యులు కలేనాయక్, నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..!



పేకాట రాయుళ్లను అరెస్టు చూపుతున్న పోలీసులు

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న 7 మందిని అరెస్టు చేశారు. ఈ ఘటన మడకశిర మండల పరిధిలోని జిల్లెడగుంట గ్రామ సమీపంలో మల్బరీ షెడ్డులో అదే రగామానికి చెందిన కొందరు వ్యక్తులు పేకాటాడుతున్నట్లు పక్కా సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాటాడుతున్న జిల్లెడు గుంట గ్రామానికి చెందిన 7 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.26,100 నగదు, 6 సెల్‌ఫోన్లు, ప్లేయింగ్ కార్డు ఏడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు 7 మందిపై కేసు నమోదు చేసినట్లు అర్బన్ సిఐ రామారావు తెలిపారు. పేకాట స్థానంపై దాడిలో పోలీసులు హెడ్ కానిస్టేబుల్ అనిల్, హోంగార్డులు, కామెగౌడ్, బాలు, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్



కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్.ఐ.

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

గ్రామాలలో ఎలాంటి గొడవలు సృష్టించకుండా ప్రశాంతంగా జీవించాలని రౌడీషీటర్లకు, సబ్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ ఆదివారం, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాలలో అల్లర్లు పాల్పడుతూ గోడవలు సమస్యలు సృష్టించిన ప్రేరేపించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో పోలీస్ నిఘా ఉంటుందని తెలిపారు. బార్య పిల్లలతో ప్రశాంతంగా జీవనం గడపాలని సూచించారు. అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దని హెచ్చరించారు.

## హస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**కొత్తచెరువు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువు బిసి కాలనీ నందు ఉన్న బాలుర హాస్టల్ విద్యార్థులకు చెరుకూరిచంద్రశేఖర్ సహకారంతో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆదివారం ఆయన నోటు పుస్తకాలతో పాటు పెన్నులు,మిఠాయిలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు పాల్గొన్నారు. కేవలం మానసిక సంతోషం కోసమే వీటిని విద్యార్థులకు పంపిణీ చేసినట్లు వారు తెలియజేశారు.

## ఫీజు రీయెంబర్స్‌మెంట్ రావడం లేదు..

**తాడిమర్రి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో బిటెక్, బిఫార్మసీ ఇంటర్, డిగ్రీ, తదితర సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు 2023-24 సంవత్సరం సంబంధించి ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మారడంతో ఫిబ్రవరి నుంచి రావాల్సిన ఫీజు రీయెంబర్స్‌మెంట్ నిధులు రాక నిలిచిపోయాయి. దాదాపు మూడు కంతులు రాకపోవడంతో విద్యార్థులు ఫీజులు చెల్లించలేక వాయిదాల పద్దతిలో తమ సొంతనిధులను చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ పరిస్థితి నెలకొందని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజులు వేయాలని కోరుతున్నారు. ఒక్కొక్క విద్యార్థికి 60వేలు చొప్పున కట్టాల్సి వచ్చిందని, అవి కాస్త అప్పులు చేసి వడ్డీలు కట్టాల్సి వస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి చొరవ తీసుకుని నిలిచిపోయిన విద్యాదీవెన, వసతి దీవెన నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నారు.

## 30న ఉచిత గుండె వైద్యశిబిరం

**గుత్తి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

స్థానిక ఆర్టీసి ప్రాంగణంలో వున్న శరవణ ఆసుపత్రిలో ఈ నెల 30న ఉచిత గుండె వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శరత్‌బాబు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రికి చెందిన వైద్యనిపుణులు రోగులకు ప్రత్యేకంగా వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేస్తారన్నారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పేదలకు వరం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం

## - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె



భార్గవికి బహుమతిని అందచేస్తున్న పల్లె

నల్లమాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : లక్షలు వెచ్చించి కార్పోరేట్ వైద్య సేవలు పొందలేని నిరుపేదలకు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరం లాంటిది అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం మార్క్ గుండె ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మాజీ మంత్రి పల్లె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ....వైద్యో నారాయ ణోహరి అన్న నానుడికి వాస్తవ రూపం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం అన్నారు. ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవల కింద పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ 20 లక్షల వరకూ కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన ఉచిత వైద్యం పొందే సౌకర్యం కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తన అభిమతం అన్నారు. అలాగే మానవుని దైనందిన జీవితంలో కొంత సేపు వ్యాయామం, యోగా వంటివి చేస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారు. వ్యాధి వచ్చిన తరువాత అప్రమత్తం అయ్యేకంటే వ్యాధి రాకముందే దానికి అనుగుణంగా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రణాళిక ఏర్పాటు చేసుకుంటే మంచిదని సూచించారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ 10 లక్షల రూపాయాల వరకూ ప్రమాద బీమా ఇచ్చేందుకు ప్రభుత్వం ఒక బృహత్తర పథకాన్ని ప్రారంభించేదుకు సన్నాహకాలు చేస్తోందన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారిని పల్లె అప్యాయంగా పలుకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఎర్రవంకపల్లిలో టిడిపి నాయకుడు ఓబులప్ప కోడలు భార్గవి శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని ఆమెను ఆశీర్వదించి బహుమతి అందచేశారు. మండల కేంద్రానికి చెందిన టిడిపి కార్యకర్త వెంకటలక్ష్మి లివర్ సంబంధిత సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆమె నివాసానికి వెళ్లి రూ 10 వేలు ఆర్థిక సాయం చేశారు. అధైర్యపడవద్ద ధైర్యంగా ఉండాలని పల్లె సూచించారు. కార్యక్రమంలో మార్క్ అసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, ఉపాధ్యాయులు జేమ్స్, టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, ప్రైవేటు వైద్యుడు డాక్టర్ నాయుడుతో పాటు జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సంక్షేమమే మా ధ్యేయం

## - ఏపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు పుల్లయ్య



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సత్యసాయి జిల్లా ఏపియుడబ్ల్యూజే నాయకులు, సీనియర్ పాత్రికేయులు

కదిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

పాత్రికేయుల సంక్షేమమే ధ్యేయంగా దాదాపు ఐదు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఏపియుడబ్ల్యూజే ఎన్నో సంక్షోభాలకు గురైన తట్టుకుని నిలబడి మరెన్నో జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపించిన ఘనత మన సంఘానికి మాత్రమే దక్కుతుందని సత్యసాయిజిల్లా ఏపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య పేర్కొన్నారు. కదిరి మున్సిపల్ పరిధిలోని దత్త ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నియోజకవర్గ ఏపియుడబ్ల్యూజే నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమంతోపాటు పలు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టు సోదరుడి చిరకాల కోరిక అయిన టువంటి సొంతింటి కలను సాకారం చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వం అందజేసే హెల్త్ కార్డులను అందించి అందరికీ ఆరోగ్య సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్టు సోదరుల పిల్లలకు ఉచిత విద్యను అందించేందుకు సత్వర చర్యలు తీసుకుందామని, త్వరలోనే సత్యసాయి జిల్లా కలెక్టర్ ఉచిత విద్యకు ఉత్తర్వులు జారీ చేసే ప్రక్రియ అమలు అవుతుందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి జర్నలిస్టుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న జర్నలిస్టు సోదరులకు చేయూతనిస్తామన్నారు. సత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రెస్ క్లబ్ నిర్మాణాలు చేపట్టడానికి కృషి చేస్తామన్నారు. ఐజెయు సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ.. గతంలో జర్నలిస్టులపై జరిగిన దాడులను గుర్తు చేస్తూ వారిపై అక్రమంగా బనాయించిన కేసులపై జిల్లా, రాష్ట్ర అధికారుల దృష్టికి తసీఉకెళ్లి వ ఆరికి ఏపియు డబ్ల్యూజే అండగా నిలబడిన విషయాన్ని గుర్తు చేశారు. సీనియర్ పాత్రికేయులు ప్రసాద్ మాట్లాడుతూ. రాష్ట్ర జిల్లా సీనియర్ పాత్రికేయుల సలహాలు తీసుకుని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం మీ వెంట ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ పరిధిలోని వివిధ దినపత్రికల పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

**ఏకగ్రీవంగా ఎన్నికైన కదిరి డివిజన్ నూతన కమిటీ :** ఎపియుడబ్ల్యూజే డివిజన్ నూతన కమిటీని స్థానిక దత్త ఫంక్షన్ హాల్‌లో సత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏపియుడబ్ల్యూజే కదిరి డివిజన్ అధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్‌రెడ్డి (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా ఖాజీ సాధిక్‌వలి (వార్త), ఆర్గనై జింగ్ సెక్రెటరీగా నరేంద్రరెడ్డి (99 టీవి), ట్రెజరర్ జీలాన్ (సాక్షి), ఉపాధ్యక్షులు శివశంకర్ (సూర్య), రవి(సాయ ంకాలం), చంద్రశేఖర్‌రెడ్డి (ఆర్‌టివి), సహాయ కార్యదర్శిలు ప్రభాకర్ (సూర్య), రామ్మోహన్ (సాక్షి), అల్లాబకాష్ (వార్త) కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, ఆంజి నేయులు, అజయ్, లక్ష్మిపతి, మాధవ, రఘు నాథరెడ్డి, శివశంకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాజుల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఉద్దండం చంద్రశేఖర్, ఆంధ్రప్రభ బ్యూరో ఇన్‌చార్జ్ కుటాగుల ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్‌లోని వివిధ దినపత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.

# పరిసరాల స్వచ్ఛతకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలి

## - గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా అభియాన్ కార్యక్రమంలో న్యాయమూర్తి విద్యాధర్ శిరహట్టి



జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతా కార్యంలో పాల్గొన్న న్యాయమూర్తి విద్యాధర్-శిరహట్టి, సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులు

బళ్లారి, సెప్టెంబర్29, ప్రభాతవార్త; ఆరోగ్యకర జీవనం పొందేందుకు మన చుట్టుపక్కల పరిసరాలు స్వచ్ఛంగా పెట్టుకున్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని, ప్రతిఒక్కరు స్వచ్ఛత పట్ల శ్రద్ధ వహించి నడుం బిగించాలని జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి విద్యాధర్ శిరహట్టి పిలుపునిచ్చారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవల ప్రాధికారం, జిల్లా న్యాయవాదుల సంఘం, బళ్లారి మహానగరపాలికెల సంయుక్తాధ్వర్యంలో అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతా హీ సేవా అభియాన్-2024 కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జాతీయ స్వచ్ఛతా దినోత్సవం నేపథ్యంలో సెప్టెంబర్ 14వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వభావ స్వచ్ఛత సంస్కార అభియాన్‌ను చేపట్టినట్లు జిల్లా, తాలూకా స్థాయి కోర్టుల్లో ప్రతిరోజూ స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొని చెట్లు నాటడం, చెత్తా చెదారం తొలగించడం, పరిసరాలు శుభ్రంగా ఉంచడం లాంటి కార్యాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి సిద్ధలింగప్రభు మాట్లాడుతూ నేడు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంలో న్యాయమూర్తి, సిబ్బందితో పాటు వంద మందికి పైగా న్యాయవాదులు ఈ స్వచ్ఛతా కార్యంలో ఉత్సాహంగా పాల్గొని న్యాయ మూర్తుల నివాస అతిథి గృహాల ప్రాంగణంలో ఉన్న ఉద్యానవనాన్ని స్వచ్ఛపరిచినట్లు చెప్పారు. ప్రతివారం కూడా స్వచ్ఛతా కార్యాన్ని చేపట్టి కోర్టు ఆవరణలో గల ఉద్యానవనాల్లో పండ్లు, పూలచెట్లు, నాటే కార్యం చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాజేష్ హొసమనె మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన ఇంటితోపాటు చుట్టుపక్కల పరిసరాలను స్వచ్ఛత పరిచే కార్యంలో క్రియాశీలకంగా పాల్గొని చుట్టుపక్కల వారిని కూడా స్వచ్ఛత కార్యంలో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి.జి.ప్రమోద, వాసుదేవ ఆర్‌గుడి, ఇబ్రహీం, ముజావర్, అపర్ణ, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక స్థలాల వీక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలి



ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లిడ్కర్ సంస్థ అధ్యక్షుడు ముండ్రగి నాగరాజ్

బళ్లారి, సెప్టెంబర్29, ప్రభాతవార్త; భారతదేశ చరిత్రలో బళ్లారి జిల్లాకు ఎంతో ప్రాధాన్యతన ఉన్నదని, విశ్వవ్యాప్తంగా బళ్లారి జిల్లాలోని పర్యాటక స్థలాల గురించి వివరాలు పొందుపరిచారని, అయితే జిల్లా ప్రజలకు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు జిల్లాలోని పర్యాటక స్థలాల వీక్షణ, పరిచయం జరగాల్సి ఉన్నదని, ఈ నేపథ్యంలో పర్యాటకశాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డా.బాబుజగ్జీవన్‌రామ్ చర్మవృత్తుల అభివృద్ధి సంస్థ(లిడ్కర్) సంస్థ అధ్యక్షుడు ముండ్రగి నాగరాజ్ తెలిపారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, పర్యాటకశాఖ, హోటల్ యజమానుల సంఘం సంయుక్తాధ్వర్యంలో నగరంలోని ప్రసిద్ధ కోట ద్వారం వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విశ్వవిఖ్యాతమైన హంపీ, తుంగభద్ర డ్యాం పర్యాటక స్థలాలుగా మొదట జిల్లాలో ఉన్నా నూతనంగా ఏర్పాటైన విజయనగర జిల్లా లోకి చేర్చడం జరిగింది. అయినా బళ్లారి జిల్లాలో సండూరులోని కుమారస్వామి దేవస్థానం, స్వామిమలై అటవీప్రాంత కనుమలు, నారీహళ్ల జలాశయం, బళ్లారిలోని చారిత్రక కోట, మించేరి పర్వతం అందాలు, సంగనకల్లులోని ఆదిమానవుల పనిముట్లు లభ్యమైన కొండ, సిరుగుప్పలోని కెంచనగుడ్డ నదీ తీరప్రాంతం, కురుగోడులోని దొడ్డ బసవేశ్వర దేవస్థానం తదితర పర్యాటక స్థలాలు ఉన్నాయని, జన సామాన్యులు, ఈ స్థలాలను సందర్శించి వీక్షించేలా అధికారులు సౌలభ్యాలు కల్పించాలని, అవసరమైన రవాణా సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతిపిత మహాత్మాగాంధీజీ చితాభస్మం గల స్మారకం, ఇక్కడ ప్రత్యేకంగా ఉన్నదని, గాంధీజీ స్వాతంత్ర్య సంగ్రామం సమయంలో బళ్లారి రైల్వే స్టేషన్‌లో విశ్రాంతి తీసుకున్నారని, అనంతరం సండూరుకు వెళ్లి అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని కళ్లారా చూసి సీ సండూరు ఇన్ సెప్టెంబర్ (సెప్టెంబర్‌లో సండూరును చూడాలి) అనే సందేశాన్ని వెల్లడించినట్లు చెప్పారు. ముందు తరాలకు జిల్లాలోని చారిత్రక ప్రాంతాలు, పర్యాటక స్థలాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. మేయర్ ముల్లంగి నందీష్, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు మాట్లాడారు. ఈ సందర్భంలో భారతీయ పురావస్తు పర్యవేక్షణశాఖ అధికారి రవీంద్ర, హోటల్ యజమానుల సంఘం కార్యదర్శి విక్రమ్‌పోలా, కన్నడ-సంస్కృతిశాఖ నాగరాజ్, పర్యాటకశాఖ అధికారి శ్రీహరి మాసనూరు తదితర సిబ్బంది, టూరిస్టు గౌడ్‌లు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్‌షాపుల తూనికల యంత్రాలకు సీళ్లు



రేషన్‌షాపుల యంత్రాలకు సీళ్లు వేస్తున్న దృశ్యం

యాడికి,

సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం ప్రాంగణంలో ఆదివారం అనంతపురం జిల్లా తూనికల కొలతలశాఖాధికారి శంకర్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా రేషన్‌షాపుల తూనికల యంత్రాలకు సీళ్లు వేశారు. వినియోగదారుల సేవయే తమ ప్రథమ కర్తవ్యమని ఇందులో భాగంగానే తూనికల యంత్రాలకు సీళ్లు వేసినట్లు ఆయన తెలిపారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ఇసుక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్న దృశ్యం

యాడికి,

సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని నిట్టూరు గ్రామ క్రాస్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ ఈరన్న తెలిపారు. ఆదివారం పెద్దపప్పూరు మండలం జూటూరు గ్రామ సమీపంలోని పెన్నానది నుండి అక్రమంగా తీసుకుని తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# చిన్నారులతో కళానైపుణ్య ప్రదర్శన



వివిధ కళలను ప్రదర్శిస్తున్న చిన్నారులు




రంగోళిని ప్రదర్శిస్తున్న చిన్నారి

యాడికి,

సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆర్డీటి సంస్థ సిఒ ఆంజనేయులు ఆధ్వర్యంలో చిన్నారులతో యాడికి ప్రాంతీయ స్థాయి కళానైపుణ్య ప్రదర్శనను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరు గ్రామాల చిన్నారులు పాల్గొన్నారు. వీరు మట్టితో బొమ్మలు, పెయింటింగ్, రంగోళి, చేతిఅల్లికలు, ప్రకృతిలో దొరికే వస్తువులతో, పేపర్ కటింగ్, తదితర విభాగాల్లో చక్కగా వారి కళానైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇందులో ప్రథమస్థానంలో నిలిచిన చిన్నారులు, అనంతరం నిర్వహించే ద్వితీయ స్థాయి ప్రాంతీయ కళ ప్రదర్శనలో పాల్గొంటారని ఆంజనేయులు తెలిపారు. చిన్నారులకు యాడికి సురేష్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త, చిన్నారులు, సంఘం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిఎస్‌పిని కలిసిన టిడిపి నాయకులు



డిఎస్‌పిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

యల్లనూరు,

సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటేశ్వర్లును యల్లనూరు మండల టిడిపి కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, టిడిపి నాయకులు ఆయనను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, సర్పంచు కుళ్లాయప్ప నాయుడు, దొడ్లో పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చెక్కులను అందచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు,

సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అందచేశారు. బాలాపురం గ్రామానికి చెందిన ప్రసాద్‌నాయుడుకు 1,19,558 రూపాయలు, అరకటవేముల గ్రామానికి చెందిన రాజాకు 71,671 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం సంక్షోభంలో వున్నా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని కూటమి ప్రభుత్వం ఏర్పడి అతి తక్కువ కాలంలోనే పుట్లూరు మండలానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు కావడం ఆనందంగా వుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, బాలరంగయ్య, శ్రీనివాసులనాయుడు, విజయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీ.వి. సంఘంచే పదవీ విరమణ ఉపాధ్యాయులకు సత్కారం



పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల్ని సత్కరిస్తున్న వీరశైవ విద్యావర్ధక సంఘం పదాధికారులు

బళ్లారి, సెప్టెంబర్29, ప్రభాతవార్త; నగరంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ అయిన వీరశైవ విద్యావర్ధక సంఘం ఉపాధ్యాయుల దినోత్సవం, పదవీ విరమణ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని సంఘం కార్యాలయం సభా భవనంలో ఏర్పాటు చేయగా, సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న వివిధ పాఠశాలలు, కాలేజీల్లో సేవలందించి పదవీ విరమణ పొందిన డా.జలజాక్షి, డా. జి.బి.నాగన్నగౌడ, లింగరాజతో పాటు 28 మందికి సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడిన ప్రకాష్‌కులకర్ణి తన సాధన వెనక తన గురువుల శ్రమ ఉన్నదని, పేదరికంలో పుట్టిన తాను, కష్టపడి చదువుకుని బంగారు పతకం సాధించినట్లు, తాను వీరశైవ విద్యావర్ధక సంఘం విద్యార్థిగా ఉన్నందువల్లే గత 40 సంవత్సరాలుగా ప్రకాష్ టుటోరియల్ నడుపుతున్నట్లు ఉపాధ్యాయులు, ఈ సమాజపు శిల్పిలుగా ఉన్నారని, ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకుని పిల్లలకు అధునాతనమైన పాఠ్యాంశాలు బోధించాలని చెప్పారు. సంఘం కార్యదర్శి అరవింద్ పటేల్ మాట్లాడుతూ మారిన వ్యవస్థలో పిల్లలకు చదువులు చెప్పడం ఉపాధ్యాయులకు పెద్ద సవాల్‌గా ఉన్నదని, అయితే ఈ సవాల్‌ను స్వీకరించి వారి మైండ్‌సెట్‌కు అనుగుణంగా విద్యాబోధన చేసి వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే సాహసం చేయాలని చెప్పారు. సంఘం అధ్యక్షుడు అల్లం గురుబసవరాజ్, వీ.వి. సంఘం కోశాధికారి బైలువద్దికేరి ఎర్రిస్వామి, చోరనూరు కొట్రప్ప మాట్లాడారు.

# జూదరులు అరెస్ట్ - రూ.32,280 స్వాధీనం



పట్టుబడిన వారిని చూపుతున్న సిఐ సాయిప్రసాద్

తాడిపత్రిటౌన్,

సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

పట్టణంలోని నంద్యాల రోడ్డులో జూదమాడుతున్న 8 మందిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ సాయిప్రసాద్ తెలిపారు. జూద మాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 32,280 రూపాయల నగదు స్వాధనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

**రౌడీషీటర్లు, మట్కా బీటర్లకు కౌన్సెలింగ్ :** తాడిపత్రి పట్టణంలోని రౌడీషీటర్లు, మట్కా బీటర్లకు ఆదివారం స్థానికనపట్టణ పోలీసుస్టేషన్‌లో సిఐ సాయిప్రసాద్ కౌన్సెలింగ్ ఇచ్చారు. పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతంనకలిగించే రౌడీషీటర్లపై అదేవిధంగా మట్కాను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# ఈతకు వెళ్లి బాలుడు మృతి



మృతి చెందిన హర్షవర్ధన్

తాడిపత్రిరూరల్,

సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని సజ్జలదిన్నె గ్రామం పెన్నానదిలో పంపుహౌస్ వద్ద వున్న నీటి గుంతల్లో ఈతకు వెళ్లి మల్లెల హర్షవర్ధన్ (15) అనే బాలుడు ఆదివారం మృతి చెందినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సజ్జలదిన్నె గ్రామానికి చెందిన మల్లెల ఉమాశంకర్ కుమారుడైన మల్లెల హర్షవర్ధన్ ఈత కొట్టేందుకు పంపుహౌస్ వద్దకు వచ్చి ఈత కొడుతూ ప్రమాదవశాత్తు లోతుగా వున్న గుంతవైపు వెళ్లడంతో మునిగిపోయి మృతి చెందాడన్నారు. అక్కడ దుస్తులు ఉతకడానికి వెళ్లిన కొందరు వ్యక్తులు హర్షవర్ధన్‌ను బయటకు తీసి తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# కాలువ పూడికతీత పనులను పరిశీలించిన తేదేపా నాయకులు



కాలువ పూడికతీత పనులు చేస్తున్న దృశ్యం

పుట్లూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని పుట్లూరు. కోమటికుంట్ల, గరుగుచింతల పల్లి చెరువులు నింపేందుకు మండల తేదేపా నాయకులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. నార్పల మండలంలోని వెంకటాంపల్లి వద్ద వున్న కాలువలో పెద్ద ఎత్తున బండరాళ్లు, మట్టి పడి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ముందస్తు ప్రణాళికతో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చొరవతో కాంట్రాక్టర్ సాయిప్రసాద్‌నాయుడు చేపడుతున్న పనులను పుట్లూరు మండల తేదేపా నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి పనులు చేపడు తుండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, రామచంద్రనాయుడు, రామానాయుడు, జయచంద్రారెడ్డి, తాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

పుట్లూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

పంటలు నష్టపోయిన రైతుల ను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చింత కుంట గ్రామంలో మండల కార్యదర్శి పెద్దయ్య అధ్యక్షతన సిపిఐ పార్టీ పుట్లూరు మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మండలంలో సిపిఐ పార్టీ బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అనంతరం నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి మాట్లాడుతూ జగన్ ఐదేళ్లలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేయడం వల్ల ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. హెచ్‌ఎల్‌సి ద్వారా పుట్లూరు మండలంలోని అన్ని చెరువులకు నీరు నింపాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండి పోతున్నాయన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెద్దిరాజు, చింత కుంట శాఖ కార్యదర్శి పెద్దన్న, అరకటవేముల శాఖ కార్యదర్శి ఓబులపతి, తక్కళ్లపల్లి శాఖ కార్యదర్శి బాలు, ఆంజనేయులు, శివ, బలరాముడు, కుళ్లాయప్ప, రామాంజి, దావిద్, సూరి, దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

# వరభాదితులకు రూ 50116 విరాళం అందచేసిన బోర్‌వెల్ రమణ



పల్లెకు నగదును అంచేస్తున్న రమణ

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : విజయవాడ వరదభాదితులను ఆదుకునేందుకు టిడిపి బీసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బోర్‌వెల్ రమణ రూ 50116 నగదును మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథరెడ్డికి అందచేశారు. మండలంలోని గౌరాపురం గ్రామానికి చెందిన బోరెవెల్ రమణ చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పుట్టపర్తిలోని టిడిపి కార్యాలయంలో భూత్ కన్వీనర్ల సమావేశంలో నగదును అందించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ.... బుడమేర ప్రవాహా బాధితులను అదుకునేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ముందుకు వచ్చి తమ ఉదారతను చాటుకుంటూ విరాళాలు అందచేయడం అభినందనీయం అన్నారు. ఇలాగే అపదలో ఉన్న వారికి తోచిన విధంగా సహాయం చేసి సహాకారం అందిచాలని సూచించారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకం

### - ఐఎంఎ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి



మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమైందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మవరంలో జరిగిన 22వ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశానికి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రతి వైద్యుడు కృషి చేయాల న్నారు. వైద్య సిబ్బంది సహకా రంతోనే ఇది సాధ్యమవ్రుతుం దన్నారు. ప్రతి వౌద్యుడు వైద్య సేవలు అందించడం తమ వృత్తి గా కాకు ండా ఒక సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రు లను ఆధునీకరించి మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తామ న్నారు. ఈ సందర్భంగా వైద్యులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొ చ్చారు. వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. జయ చంద్రనాయుడు ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఫణిధర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, డాక్టర్ నంద కిషోర్, డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఎ ఏపి రాష్ట్ర తక్షణ గత అధ్యక్షుడు, డాక్టర్ సి. జయకుమార్ ఐఎంఎ అధ్యక్షుడు ధర్మవ రం, డాక్టర్ వాసుదేవరెడ్డి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 3 నుంచి వేద గాయత్రి ఆలయంలో దరసా శరన్నవరాత్రి మహోత్సవాలు

### - 4న శ్రీవేద గాయత్రి దేవాలయ సభా మంటపము ప్రారంభం

అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

కపోవనంలో వెలసిన శ్రీవేద గాయత్రి దేవాలయంలో అక్టోబర్ 3 నుంచి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్‌వియస్.ప్రసాద్ తెలిపారు. ఆదివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశ:లో ఆలయ కమిటీ అధ్యక్షులతోపాటు, ప్రధాన కార్యదర్శి రొద్దం అనంత్, కోశాధికారి కెఎన్.జగన్నాథ్, మేనేజర్ హెచ్. సాయిప్రసాద్, కోఆర్డినేటర్ తంగిరాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేకంగా రూపొందించిన ఆలయం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దసరా మహోత్స వాలను పురస్కరించుకొని అమ్మవారికి ప్రతిరోజు విశేష అలంకరణతోపాటు, అష్టోత్తర శరనామపూజ, హోమాలు, లలిత సహస్రనామ పారాయణము, కుంకుమార్చనలు నిర్వహిస్తామన్నారు. నూతనంగా నిర్మించిన శ్రీవేద గాయ త్రి దేవాలయ సభామంటపమును బ్రహ్మశ్రీ పంచాంగం సూర్యనారా యణశాస్త్రి ఆధ్వర్యంలో 4వ తేదిన ప్రారంభించనున్నట్లు తెలిపారు. అమ్మ వారి నవ రాత్రి అలంకారాల్లో భాగంగా 3న శ్రీగౌరీ దేవి, 4న శ్రీమహాలక్ష్మి, 5న శ్రీ అన్నపూర్ణాదేవి, 6న శ్రీబాలా త్రిపుర సుందరి దేవి, 7న శ్రీలలితాదేవి, 8న శ్రీదాక్షాయనీ దేవి 9న శ్రీసరస్వతి దేవి, 10 రాజరాజే శ్వరిదేవి, 11న శ్రీదుర్గాదేవి, 12న శ్రీగాయత్రిదేవి, అలంకారాలు చేయను న్నట్లు తెలిపారు. అలాగే 3 నుంచి 11వ తేది వరకు ప్రతిరోజు ఉదయం పంచాంగం లక్ష్మిపతిచే దుర్గా సప్తశతి పారాయణము జరుగుతుందన్నారు. మూల నక్షత్రం సందర్భంగా 9వ తేది బుధవారం అక్షరాభ్యాసం కార్యక్రమం, లక్ష్మిగణపతి మూలామంత్ర హోమం, లక్ష్మి మాల మంత్రహోమము, 10వ తేది నవగ్రహ రుద్రస్వాహాకార ధన్వంతరీ, మృత్యుంజయ, మన్యుసూక్త హోమము, 11వ తేది దుర్గాష్టమి సందర్భంగా సప్తశతీ, చండీ హోమం, ఆయుష్యాది హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు ప్రతిరోజు సాయంత్రం నిర్వహించే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 3న మహాలక్ష్మి నాగరాజుచే భరతనాట్య ప్రదర్శన, 4న సువాసినులచే సామూహిక శ్రీలలితా సహస్రనామ పారాయ ణంతో కుంకుమార్చన, 5న విధుషీమణి యాదాటి లతా శ్యామ్ బృందంచే సంగీత విభావరి, 6న దేవరకొండ కౌసల్య బృందంచే భరత నాట్య ప్రదర్శన, 7న సంధ్యమూర్తి బృందంచే నృత్య ప్రదర్శన, 8న బ్రహ్మశ్రీ లక్ష్మణానందచే ఆధ్యా త్మిక ప్రవచనం, రమ్యకృష్ణ బృందంచే నృత్య ప్రదర్శన, 9న పాలసముద్రం నాగరా జు బృందంచే సంగీత లహరి, 10న పట్టి మిహిర మధుసూదన్‌చే నృత్య ప్రదర్శన కెవి.మహిదర్ బృందంచే లలిత సంగీత కచేరి, 11న జగర్లపూడి శ్యామ సుందర శాస్త్రిచే ఆధ్యాత్మిక ప్రవచనము, 12న శమీపూజ, అమ్మవారి ఉయ్యాల సేవ, మహామంగళ హారతి, తీర్థప్రసాద వితరణ జరుగు తుందన్నారు. నగరంఒలని భక్తాదులు శరన్నవరాత్రి ఉత్స వాల్లో అమ్మవారిని దర్శించుకొని, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్‌విఎస్.ప్రసాద్

## .ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



సమావేశానికి హాజరైన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యులు

కదిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొ న్నారు. సత్యసాయి జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులుగా పాలవల అనీల్‌కుమార్‌రెడ్డి ఎన్నికైన సందర్భంగా పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్‌లో ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహిఒచారు. కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనం తరం ప్రైవేట్ పాఠశాలల ఆధ్వ ర్యంలో వరద బాధితుల కోసం రూ.1.75 లక్షలు విరాళ చెక్కును ఎమ్మె ల్యేకు అంద జేశారు. అనం తరం నూతనంగా ఎన్నికైన సత్యసాయి జిల్లా అధ్యక్షులు పాలవల పవన్ కుమార్‌రెడ్డికి కదిరి ప్రైవేట్ పాఠశాలల అసోషియేషన్ ఆధ్వ ర్యంలో దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పాలవల పవన్ కుమార్‌రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల కర స్పాండెంట్లు మంచి శివశంకర్, మస్తాన్, పిట్ట శివశంకర్‌రెడ్డి, సురేష్ కుమార్, మూమిన్ సలీమ్‌బాషా, కిరణ్‌కుమార్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## సూత్రప్రాయమైన కవిత్వానికి విస్తృత వ్యాఖ్యానమే విమర్శ : రాచపాళెం

అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

బాధాసర్పద్రష్టులైన ప్రజల జీవిత మూలాలను సూత్రప్రాయంగా వ్యక్తీకరిఒచిన కవుల కవిత్వాన్ని విస్తృతమైన వ్యాఖ్యానంతో పాఠకునికి చేరవేయడమే కవిత్వ విమర్శ అని మ ట్టి పూలు పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఆదివారం జరిగిన తూముచర్ల రాజా రామ్ విమర్శనా గ్రంథం మట్టి పూలు ఆవిష్కరణ సభలో పై విధంగా ఆయన స్పందించారు. సభకు అధ్యక్షత వహించిన స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్‌శాస్త్రి మాట్లాడుతూ.. కవుల కవిత్వంలో వ్యక్తీకరించిన వేదనాలను తనలోకి ఒంపుకుని అదే గాఢతతో పాఠకునికి చేరవేస్తున్న రాజా రామ్ గొప్ప విమర్శకుడు అని వ్యాఖ్యానించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణ స్వామి రాయలసీమలో నివసిస్తున్న కవులందరూ రాయలసీమ కవులు కాదని, రాయలసీమ గురించి క విత్వం రాసిన కవులే రాయలసీమ క వులని అభిప్రాయ పడ్డారు. సీమ కవుల కవితాంతరంగాన్ని మట్టిపూలుగా సృజించిన విమర్శ కవి రాజారామ్ అభినందనీయుడని గౌరవ అతిథిగా పాల్గొన్న సీనియర్ కవి రాధేయ శుభాకాంక్షలు తెలియజేశారు. మట్టిపూలు పుస్తకాన్ని సమీక్ష చేస్తూ కవిని విశ్లేషిం చకుండా, కవిత్వాన్ని మాత్రమే విశ్లేషిఒచే సహృదయ విమర్శకుడు రాజారామ్ అని డాక్టర్ కె.నాగేశ్వరాచారి తెలియజేశారు. మరో సమీక్షకుడు డా.అంకె శ్రీనివాస్ రాజారామ్ రాసిన మట్టిపూలు విమర్శనా గ్రంథం ఆధునిక సౌందర్యాత్మక విమర్శకు మంచి ఉదాహ రణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.శాంతి నారాయణ, ఉప్పరపాటి వెంకటేషులు, తరిమెల అమర్ నాథ్‌రెడ్డి, టివి.రెడ్డి, అశ్వర్థరెడ్డి, డా.ప్రగతి, సుప్రియ, కృష్ణమూర్తి, సురేష్, మల్లప్ప, సుబ్బారావు, షేక్ నబి రసూల్, జెట్టి జయ రామ్, పూజారి ఈరన్న, శేషాచార్యులు తదితర సాహితీ వేత్తలు పాల్గొన్నారు.



మట్టిపూలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్వామి, రాచపాళెం, రాజరామ్, చం.రాధేయ, నాగేశ్వరాచారి, అంకె

## అనంతపురంలో సిపిఐ పార్టీకి ఎదురు దెబ్బ

### - 10వ డివిజన్ రాణి నగర్ సిపిఐ నుంచి బిజెపిలోకి పెద్ద ఎత్తున చేరిక

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం బిజెపి రాణినగర్ 10వ డివిజన్ సిపిఐ నాయకులు కార్యకర్తలు ఆదివారం నరేంద్రమోదీ పరిపాలనకు ఆకర్షితులై బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సూచనల మేరకు దాదాపు 300 మం ది కిపైగా సిపిఐ నుంచి బిజెపిలోకి చేరడంజరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారిలో సిపిఐ పార్టీ 10 సం.పనిచేసిన వడ్డే శ్రీనాథ్ పని చేసి రాజీ నామా చేసి ఆయన మిత్ర బృందంతోపాటు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు వంశీ కృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్ పాల్గొని వారందరినీ పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వంశీ కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యువత అంత ఇప్పుడు బిజెపి వైపు చూస్తున్నారు. ఎందుకంటే దేశంలో నరేంద్రమోదీ పాలన ఒక్క అవినీతి కూడా లేకుండా ప్రభుత్వాన్ని నడపడం, అలాగే రాష్ట్రంలో కుటుంబ పాలన చూసి విసిగిపోయారని ఒక్క యువతే కాదు అన్ని రంగాలకు చెందిన వ్యక్తులు పార్టీలో చేరుతున్నారని, ముఖ్యంగా ఈ రోజు ప్రతిపక్ష పార్టీ వైసీపీ, కమ్యునిస్టు పార్టీలో ఉన్నవారు పార్టీలో చేరడానికి అత్యంత ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఇంకా వైసీపీ పార్టీ పూర్తిగా కాళీ అయిపోయింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం చేజిక్కించుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవై యం రాష్ట్ర కార్యదర ఇశ అజేష్ యాదవ్, రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ తోట సూర్య ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష , శింగనమల సభ్యత్వ నమోదు నమోదు ఇన్‌చార్జ్ రాజేష్, జిల్లా బిజెవైఎం ప్రధాన కార్యదర్శిలు సాయినాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్, కార్యదర్శి కుళ్లాయ యాదవ్, ఓబిసి మోర్చ నాయకులు అశోక్, దిలీప్, గంగాధర్, గౌతమ్, కొండరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేద గాయత్రీ ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

నగర శివారుల్లోని తపోవనంలో వెలసిన శ్రీ వేద గాయత్రీ దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్స వాలు పోస్టర్ ఆవిష్కరణ ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్.వి.యస్.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రొద్దం అనంత్ ఆవిష్కరిఒచారు. ఆదివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. అక్టోబర్ 3 నుంచి 11 వరకు దసరా శరన్నవరాత్రి మహోత్స వాలు పురస్కరి ంచుకుని అమ్మవారికి ప్రతిరోజూ విశేష అలంకరణతోపాటు, అస్టోత్తర శరనామ పూజ, హోమాలు, లలిత సహస్రనామ పారాయణము, కుంకుమార్చనలు నిర్వహిస్తామన్నారు. నూతనంగా నిర్మించిన శ్రీవేద గాయత్రి దేవాలయ సభామంటము ను బ్రహ్మశ్రీ పంచాంగం సూర్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో 4వ తేది ప్రార ంభిస్తామన్నారు. దసరా ఉత్స వాలలో అమ్మవారిని ప్రతిరోజు వివిధ అలంక రణలో అమ్మవారు దర్శన మిస్తాన న్నారు. మూలా నక్షత్రం సందర్భంగా 9వ తేది బుధవారం అక్షరాభ్యాసం చిన్నారులకు చేయిస్తామన్నారు. ప్రతి రోజు ఉదయం పంచాంగం లక్ష్మిపతిచే దుర్గా సప్తశతి పారాయణము జరుగుతుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఆధ్యాత్మిక సాంస్కృతిక కా ర్యక్రమాలు ఉంటాయన్నారు. బక్తాదులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కెఎన్. జగన్నా థ్, మేనేజర్ హెచ్.సాయి ప్రసాద్, కోఆర్డినేటర్ నాగరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### - పేద విద్యార్థులకు చేయూత అందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పుట్లూరు మండలం అరటివేముల గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో 26వ తేదిన హమాలి కాలనీలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం క ఆర్యక్రమంలో భాగంగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి సునీత (6వ తరగతి), సంతోష్(7వ తరగతి)లు ఫీజులు చెల్లించలేక చదువుటకు ఇబ్బంది పడుతు న్నామని తెలపగా, స్పందించిన ఎమ్మెల్యే సునీతను కస్తూర్బా మున్సిపల్ పాఠశాలలో సంతోష్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 1లో చేర్పించి, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగుల తోపాటు ఆర్థిక సాయం అందిం చా రు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కూటమి ప్రభు త్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ పరిధి లోని పిల్లలు అందరూ బడి బాటలో ఉండేందుకు కృషి చేస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి, జిసిబాబు, గుర్రం లక్ష్మినారాయణ, ఆ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

### - దరఖాస్తుల స్వీకరణకు నేడే చివరి తేది : సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ఒగనమల ప్రాజెక్టు పరిధిలో అర్హులైన వారు అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులు స్వీకరణకు నేడు( సోమవారం) చివరి రోజు అని సిడిపిఓ ఉమాశంకరమ్మ తెలిపారు. ఆదివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖస్తులు పూర్తి చేసి సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించి రశీదు పొందాలని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త, మినీ అంగన్‌వాడీ కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులు చేసుకునేవారు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థులు వివాహితులై స్థానికంగా నివాసం ఉండాలన్నారు. 01-07-2024 నాటికి దరఖాస్తు చేయు అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో 21 సంవత్సరాలు నిండిన వారు లేని యెడల 18 సంవత్సరాలు నిండిన వారు సైతం అర్హులన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు కుల ధృవీకరణ పత్రం, నివాసం, పుట్టిన తేది, 10వ తరగతి మార్క్స్ మెమో, ఆధార్‌కార్డు, వికలాంగత్వం ఉంటే సంబంధిత పత్రాలు గెజిటెడ్ అధికారిచే ధృవీకరి ంచిన పత్రాలను జత పర్చాలన్నారు. సిడిపిఓ వారు నిర్వహించే తెలుగు డిక్లరేషన్ పాస్ కావా లని తెలిపారు. శింగనమల ప్రాజెక్టు పరిధిలో గాం ధీ నగర్ మినీ అంగన్వాడీ వర్కర్ బిసి-బి, శింగనమల మండల పరిధిలో శింగనమల-2 అంగన్‌వాడీ హెల్పర్ బిసి-డి, గోవింద నాయుని పేట అంగన్‌వాడీ హెల్పర్ ఓసి, కల్లూరు-3 అంగన్‌వాడీ హెల్పర్ ఎస్సీ, కల్లూరు-4 హెల్పర్ బిసి- బి, రాఘ వేంద్ర కాలనీ అంగన్‌వాడీ హెల్పర్ ఓసి ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు.



సిడిపిఓ ఉమా శంకరమ్మ

## ప్రశాంత జీవనాన్ని కొనసాగించండి - సిఐ

పామిడి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ఎలాంటి అల్లర్లను సృష్టించకుండా ప్రశాంతమైన జీవితాలను గడపాలని సిఐ యుగంధర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం సిఐ యుగంధర్ పోలీసు సిబ్బందితో కలిసి గ్రామ పంచాయతీ పరిదిలోని పి.కొండాపురంలో నాకాబంది కార్యక్ర మాన్ని నిర్వహించి ప్రజలకు పోలీసు చట్టాలపై అవగాహణ కల్పించారు. వాహనాల తనిఖీలు, పుట్‌పెట్రోలింగ్ అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళను సోదాలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలను వివరిస్తూ హెల్మెట్ వాడకం ద్వార కలిగే ప్రయోజనాలను వివరించారు. వివిధ కేసుల్లో ఉన్నటువంటి వారిపై ఎల్లప్పుడూ పోలీసు నిఘా ఉంటుందని ఎవరైనా అల్లర్లకు పాల్పడి ప్రజల జీవన విధానానికి అడ్డంకులు సృష్టిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవని సిఐ యుగంధర్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పి.కొండాపురం ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలను వివరిస్తున్న సిఐ యుగంధర్.

## అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిణిని సస్పెండ్ చేసి అక్రమాలపై విచారణకు ఆదేశించాలి - ఫోర్టో విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిణి సస్పెండ్ చేసి, అక్రమాలపై విచారణకు ఆదేశించాలని ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్ (పోర్టో), రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య, ముఖ్య సలహాదారులుగా గాండ్లపర్తి శివానందరెడ్డి, మీడియా కన్వీనర్ గరికపాటి సురేష్, కోచైర్మన్ బలివాడ ధనుంజయ్‌రావు, సంయుక్త కార్యదర్శిలు టి.వెంకటరెడ్డి, ఎస్.పెద్దన్న, బృందబాన్ డొల్లై, సోమరాత, శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిలు టి.వెంకటరెడ్డి, ఎస్.పెద్దన్న, బృందబాన్ డొల్లై, సోమరాత శ్రీనివాసరావు, అధికార ప్రతినిధులు బోనెల రమేష్, మాగంటి శ్రీనివాసరావు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగం, సుప్రీం కోర్టు తీర్పులు, ప్రాథమిక హక్కులు అపహాస్యం చేస్తూ ఆర్టికల్ 19(1)(ఎ) ఉల్లంఘిస్తూ సస్పెండ్లు చేస్తూ ఉపాధ్యాయ లోకాన్ని విద్యాశాఖ అధికారిణి భయబ్రా ంతులకు గురి చేస్తూ ఆ ముసుగులో కోకొళ్లలుగా అక్రమాలు చేశారని ఆరోపిం చారు. అనేక అక్రమాలకు పాల్పడుతూ వాటిని కలెక్టర్ పైకి నెట్టారని వివరించారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిణి అక్రమాలపై, వ్యవహార శైలిపై డీఈఓను సస్పెండ్ చేసి త్వరితగతిన విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.

## నార్పలలో బిజెపి సభ్యత్వ నమోదు

### - నార్పల బిజెపి మండల అధ్యక్షులు కమ్మరి కాశీ విశ్వనాథ్



సభ్యత్వం నమోదు చేస్తున్న దృశ్యం

నార్పల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ నార్పల మండల కేంద్రంలో ఆదివారం 185 బూతులో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా నియోజకవర్గం అసె ంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివా సరెడ్డి హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. 2014 నుంచి 2024 వరకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షులు కమ్మరి కాశీ విశ్వనాథ్, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసి హారెడ్డి, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు జంగం అయ్యప్ప, ఆ పార్టీ కార్యక ర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు జయప్రదం చేయండి

### - అక్టోబర్ 5 నుంచి 8 వరకు అనంతపురంలో



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

విద్యా రంగంలో నెలకొన్న స మస్యలను పరిష్కారం కోసం అక్టోబర్ 5 నుంచి 8తేదిలలో అనంపతురంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు జరుగుతు న్నాయి. ఈ సందర్భంగా లెనిన్ శత జయంతికి విచ్చేసిన కేరళ రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్య క్షులు వికె.రా మచంద్రన్ ఎస్ ఎఫ్ఐ విస్తృత స్థాయి పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగి ంది. ఈ సందర్భంగా కేరళ ప్రణాళిక కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చినే బిజెపి విద్య వ్యాపారీకరణ ప్రైవేటీకరణ కాషా యం చేసే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగా దేశంలో నూతన జాతీయ విద్యా విధానం తీసుకుని రావడం ఇది రాష్ట్రాల హక్కులు కాలరా స్తోంది. విద్య ఉమ్మడి జాబితా అయినప్పటికీ రాష్ట్ర ప్రమే యం లేకుండా చేస్తోందని, దీనిని కేరళ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒతూరు పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు బిమేష్, శివ, వంశృ, ఎస్ఎఫ్ఐ అనంతపురం నగర నాయకులు గణేష్, సోము, సాయి, ఎస్కే, యూనివర్సిటీ, నాయకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాముల దగ్ధం.. రూ.1.50 లక్షల ఆస్థినష్టం

### - మంటలను నిలువరించిన అగ్నిమాపక సిబ్బంది



మంటలను నిలువరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పామిడి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ఉన్నఫలంగా మంటలు వ్యాపించి వరిగడ్డివాము అగ్నికి ఆహుతై రూ.1.50 లక్షల ఆస్థి నష్టం వాటిల్లిన సంఘటన మండల పరిదిలోని ఎదురూరు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొండేటి రామకృష్ణకు సంబంధి ంచిన వరిగడ్డివాముకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటి ంచటం కారణంగా ఒక్కసారిగి మంటలు ఎగిసి పడ్డాయి దీంతో గ్రామస్థుల సమాచారం మేరకు హుటా హు టిన ఫైరింజన్ అక్కడకు చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది ఎగిసి పడుతున్న మంటలను నిలువరించగా అప్పటికే వరిగడ్డివాము పూర్తిగా దగ్గమై రూ.1.50 లక్షల ఆస్తినష్టం జరిగిందని బాది తుడు కొండేటి రామకృష్ణ వాపోయారు. గుంతకల్లు ఎమ్మెలే ్య గుమ్మనూరు జయరాం ఆయన తన యుడు పామిడి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, పామిడి నగరపంచాయతీ మాజీ చూరె ్మన్ గౌస్‌ఫీర దగ్గమైన వరిగడ్డివామును పరిశీ లించి సంఘటర ఎలా జరిగిందంటూ బాదితుడు, స్థానిక టిడిపి నాయ కులను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటనకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వయనాడ్ వరద బాధితులకు సహాయార్థం

అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వయనాడ్ వరద బాధి తుల సహాయార్థం విలువలబడుల విద్యార్థులు సేకరించిన 17వేల రూపా యల చెక్కు ను కేరళ రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయ నిధికి అంది ంచమని, కేరళ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపా ధ్యక్షులు, వ్యవసాయ శాస్త్ర వేత్త ప్రొఫె సర్ వి.కె.రామ చంద్రన్‌కి అనంతపురంలో అందించారు. సహజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మాజీ శాసనమండలి సభ్యులు గేయానంద్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభపాల్ వివరించాగా, విలువల బడుల విద్యార్థులు, ఉపాధ్యాయుల సహాయార్థం రామచంద్రన్ ఎంతగానో అభినందించారని, అక్టోబర్ 2 లేది 3 తేదీలలో తాను స్వయంగా కేరళ ముఖ్యమంత్రిని కలిసి అందజేశానని, వీలుచూసుకుని త్రివేంద్రం రమ్మని తమని ఆహ్వానించారని సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్‌బాబు అన్నారు.



చెక్కును అందజేస్తున్న దృశ్యం

## గోసేవా కార్యక్రమం

అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

దాతల అదిల్ సహాయ సహకారాలతో ఆదివారం శ్రీవారి సేవకులు గోసేవ నిర్వహించడం జరిగిందని శ్రీవారి సేవకులు ఆళ్లగడ్డ రాము వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎంత ఉత్సా హంగా పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు మరెన్నో నిర్వహిస్తారు. ఈ సేవలో ఎవరైనా పాల్గొనవచ్చు.

## ఎపిజెఎసి రాష్ట్ర కార్యదర్శిగా ఆప్టా కాకి ప్రకాష్‌రావు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

విజయవాడలో జరిగిన ఏపిజెఎసి రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికల్లో కర్నూలు జిల్లా మండలం ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పని చేయుచున్న కాకి ప్రకాష్‌రావు రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. ఎపి ప్రైమరీ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాకిప్రకాష్‌రావు ఉపాధ్యాయ సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ మొట్టమొదట సారిగా ఆస్టా సంఘం నుంచి ఏపిజెఎసి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక అయినందునర ఆ పార్టీ అనంతపురంజిల్లా అధ్యక్షులు కె.గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, కె.వెంకటరత్నం జిల్లా కోశాధికారి బిప శంకరమూర్తి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.